# మాదిగలను విస్మరిస్తేరాజకీయ పార్టీలకు గుణపాఠం తప్పదు

**-ఆరెల్లి మల్లేష్ మాదిగ**

**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**



**బజార్ హత్నూర్,ఫిబ్రవరి,03(డిడి9వార్త న్యూస్):-**మాదిగల సంపూర్ణ మద్దతుతో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల లో గెలిచిన బిజెపి పార్టీఆదిలాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజార్టీ జనాభా కలిగిన మాదిగలకు టికెట్ల కేటాయింపులో విస్మరించకుండా ఆత్మ పరిశీ లన చేసుకోవాలని ఎంఆర్పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మంగళవారం రోజు కార్యకర్తల సమావేశం మాట్లాడుతూ కోరారు.అలాగే కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇతర పార్టీలు మాదిగలకు టికెట్ల కేటాయింపులో సరైన ప్రాధాన్యత ఇవ్వకపోతే తగిన గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. ఏది ఏమైనా మాదిగ జాతి సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కేవలం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ అధ్వర్యంలో పోరాడుతుందని జాతి ప్రజలకు తెలిపారు.

## కేంద్ర మంత్రిని కల్సి బిఎస్ఎన్ ఎల్, తపాల శాఖల మెరుగు కు నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరిన ఎంపీ నగేష్



**బజార్ హత్నూర్,ఫిబ్రవరి, 03(డిడి9వార్త న్యూస్):-**ఢిల్లీలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి డ టెలీకామ్ శాఖ మంత్రి పేమ్మసాని చంద్రశేఖర్ మంగళవారం మర్యాద పూర్వకంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ కలిశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ ఫరిధిలో బిఎస్ఎన్ఎల్ ను మెరుగు పర్చాలని, గ్రామాల్లో సిగ్నల్ వ్యవస్థ సరిగా రావడం లేదని తెలిపారు.ఈ వ్యవస్థ ను మరింత మెరుగు పడాలని సిగ్నల్ టవర్స్ లేని చోట మరిన్ని బి ఎస్ ఎన్ ఎల్ టవర్స్ ఏర్పాటు చేయించాలనికోరారు.అలాగే తపాల శాఖలో వ్యవస్థను మెరుగు పరచాలని తపాల కార్యాల యాలకు సొంత భవనాలను మంజూరు చేసి, ఉద్యోగులను పెంచాలని కేంద్ర మంత్రికి ఎంపీ విన్నవించారు. ఎంపీ గోడం నగేష్ తో పాటు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తాటిపెల్లి గంగాధర్ రావు(రాజు)మాజీ రైల్వే బోర్డ్ మెంబర్ జీవీ రమణలు ఉన్నారు.

# జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల,సోనాల లో కెరీర్ గైడెన్స్





**బోథ్ 03 ఫిబ్రవరి (డిడి 9 వార్త న్యూస్) :**సోనాల మండల కేంద్రానికి చెందిన కచ్చకాయల హరీష్ యువ నాయకులు ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి బలరాం జాదవ్ తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి. విద్యార్థులనుదేశించి పలు సూచనలను సలహాలను అందించారు...కెరీర్ కౌన్సిలర్ గా హాజరైనటువంటి చెట్లపల్లి సంతోష్ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం తో పాటు పదవ తరగతి తర్వాత ఎంచుకునే కోర్సులు,ఉద్యోగ అవకాశాల గురించి వివరంగా తెలియజేశారు..ఈ కార్యక్రమ నిర్వాహకులు కచ్చకాయల హరీష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది.అని మీరందరూ మంచిగా చదువుకొని మంచి క్రమశిక్షణతో ఉన్నత స్థానంలో ఉండాలని తెలియజేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బలరామ్ జాదవ్ తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి,చెట్లపల్లి సంతోష్ ఉపాధ్యాయులు/కెరీర్ కౌన్సిలర్,దేవా కోస్మెట్ శుద్ధోధన్,మునిగెల యోగిత, సుభాష్ సూర్య,బోరె రవి, ఉపాధ్యాయులు,గ్రామ యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు...


## బషీరాబాద్‌లో నీటి ట్యాంకు పై కప్పు ఏర్పాటు



**నిజామాబాద్ జిల్లా, 03ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**కమ్మర్‌పల్లి మండలంలోని బషీరా బాద్ గ్రామ ఎస్సీ కాలనీ వాసుల దశాబ్ద కాలపు సమస్యకు పరిష్కారం లభించింది. 11వ వార్డులో ఉన్న నీటి ట్యాంకుపై గత పదేళ్లుగా కప్పు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడేవారు. తాజాగా గ్రామ పంచా యతీ పాలకవర్గం చొరవతో ట్యాం కుపై కప్పును బిగించారు. ట్యాంకుకు కప్పు లేకపోవడంతో కోతులు నీటిలోకి వెళ్లడం, ఇతర వ్యర్థాలు పడటంతో కాలనీ వాసులు అనారో గ్యాల బారిన పడే ప్రమాదం ఉండేది. ఇప్పుడు ఆ సమస్య తీరడంతో వార్డు ప్రజలు సర్పంచ్ జమున మహేష్, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని 6, 7, 8, 11, 12 వార్డుల్లో మురుగు కాలువలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లా డుతూ.. ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువల్లో వేయవద్దని కోరారు. చెత్తను చెత్తబుట్టల్లోనే సేకరి ంచి, పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందజేయాలని ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్, వార్డు సభ్యులు లక్ష్మి రవి, శేఖర్, కాలనీ వాసులు అంకడి మోతిరం, మంద నరేష్, రావూట్ల గణేష్, పొట్టి ముత్తెన్నలు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- మోపాల్‌లో 104 మందికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ



**నిజామాబాద్ జిల్లా, 03ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఆశయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, 104 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు ఏళ్ల కాలంలోనే పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిందని కొనియాడారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాళా తీయించిందని విమర్శించారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టామని, పొదుపు సంఘాల మహిళలు సిండికేట్‌గా ఏర్పడి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా నెలకు రూ. 70 వేల వరకు ఆదాయం పొందవచ్చని వివరించారు. రైతును రాజును చేయాలనే సంకల్పంతో రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ వంటి గ్యారంటీలతో సామాన్యుడిపై భారం తగ్గిందన్నారు. త్వరలోనే అర్హులైన వృద్ధులకు పెన్షన్లు అందజేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇటువంటి సంక్షేమ పథకాలు ఎక్కడా లేవని, ఎన్నికల సమయంలో కేవలం దేవుడి పేరుతో ఓట్లు అడగడం ఆ పార్టీకి పరిపాటిగా మారిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ముప్పా గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, స్థానిక సర్పంచ్‌లు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్తు

**- బీసీ వసతి గృహ విద్యార్థుల ప్రేరణలో కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాద్ జిల్లా, 03ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**విద్యార్థి దశలో ఏకాగ్రతతో ఇష్టపడి చదువుకుంటేనే జీవితం సంతోషమయంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. విద్యను ఒక శక్తివంతమైన ఆయుధంగా మల్చుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగ ళవారం జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో గల మున్నూరు కాపు కళ్యాణ మండపంలో బీసీ వసతి గృహాల పదవ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రేరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వార్షిక పరీక్షల సన్నద్ధతపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ.. ఉన్నత చదువులకు, జీవిత స్థిరత్వానికి పదవ తరగతి మొదటి మెట్టు అని కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి అడుగు తప్పటడుగు కాకూడదు. ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షలకు సంసిద్ధం కావాలి. చదువు కష్టమనిపించినప్పుడు మీ తల్లిదండ్రులు పడుతున్న శ్రమను గుర్తు తెచ్చుకోండి. బట్టీ పట్టకుండా విషయ పరిజ్ఞానాన్ని పెం చుకుంటే అది జీవితాంతం తోడ్పడుతుందని హితవు పలికారు. ముఖ్యంగా బాలికలు పట్టుదలతో రాణించి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ విద్యార్థులు ఎందులోనూ తక్కువ కాదని కలెక్టర్ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. విద్యార్థులు 10 జీపీఏ సాధిస్తే.. వారందరికీ బిగ్ స్క్రీన్‌పై టీ-20 వరల్డ్ కప్ లైవ్ మ్యాచ్ చూసేలా ఏర్పాట్లు చేస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు హర్షధ్వానాలు చేశారు. పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు పునశ్చరణ తరగతులు నిర్వహించాలని, వసతి గృహాల్లో చదువుకోవడానికి అనువైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాలూర మండలంలో తాగునీటిపై స్పెషల్ డ్రైవ్







**బోధన్, నిజామాబాద్ జిల్లా, 03ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభు త్వం చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా మంగళవారం మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. సాలూర ఎంపీడీఓ శ్రీనివాస్ నేతృత్వంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా మండలంలోని సాలూర, సాలూర క్యాంప్, కుమ్మన్‌పల్లి గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున, పైపులైన్లకు ఉన్న లీకేజీలను తక్షణమే అరికట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా నీరు వృధా కాకుండా చూడాలని, నిరుపయోగంగా ఉన్న బోర్లను పునరుద్ధరించాలని సూచించారు. గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటు, క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం కొనసాగాలని స్పష్టం చేశారు. పర్యటనలో భాగంగా అధికారులు ఆయా గ్రామాల్లోని దళిత వాడలు, ఇతర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. నీటి సరఫరా క్రమబద్ధంగా జరుగు తుందా లేదా అని ఆరా తీశారు. శివారు ప్రాంతాల్లోని ఇళ్లకు కూడా పూర్తిస్థాయిలో నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, మిషన్ భగీరథ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# అభివృద్ధి శూన్యం..అవినీతే ధ్యేయం

- కాంగ్రెస్ పాలనపై మాజీ ఎమ్మెల్యే షకీల్ ధ్వజం
- బోధన్ మున్సిపాలిటీకి 38 మంది బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు
- గెలుపు గుర్రాలకే బీ-ఫాంల అందజేత



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 03ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో ఆ పార్టీ ఘోరంగా విఫలమైందని బోధన్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ విమర్శించారు. మంగళవారం బోధన్ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం చేతగాని పాలకులు, అధికార బలంతో విపక్షాలను అణచివేయాలని చూడటం హేయమని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలతో ప్రజలను ఊరించిన కాంగ్రెస్, గద్దెనెక్కిన తర్వాత వాటిని అటకెక్కించిందని షకీల్ ఆరోపించారు. నిరుద్యోగులు, రైతులు, సామాన్య ప్రజలు నేడు కాంగ్రెస్ పాలనలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. బోధన్ అభివృద్ధి కోసం ఒక్క పైసా నిధులు తీసుకురాలేని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రజా వ్యతిరేక విధానాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో సామాన్యుడికి ఒనగూరిన ప్రయోజనం శూన్యమని విమర్శించారు. నియోజకవర్గంలో ప్రకృతి సంపద దోపిడీకి గురవుతోందని షకీల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అండతో ఆయన అనుచరులు యథేచ్ఛగా ఇసుక దందాలకు పాల్పడుతున్నారని, అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం ఎమ్మెల్యే కనుసన్నల్లో పనిచేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయడం, అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని హెచ్చరిం చారు. నాయకులను గౌరవించని ఎమ్మెల్యే, సామాన్య ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారని ఆయన నిలదీశారు.

**మున్సిపల్ ఎన్నికల నగారా.. గెలుపే లక్ష్యం**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని షకీల్ తెలిపారు. బోధన్ మున్సిపాలిటీలోని 38 వార్డులకు గాను గెలుపు గుర్రాలను ఎంపిక చేసి, బీ-ఫాంలు అందజేసినట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని, ప్రస్తుత కాంగ్రెస్ అరాచకాలను బేరీజు వేసి ప్రజలు తీర్పునివ్వాలని కోరారు. ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఆయేషా ఫాతిమా మాట్లాడుతూ.. బోధన్ ఆత్మగౌరవాన్ని కాపాడు కోవడానికి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, 38 వార్డుల అభ్యర్థులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

